జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 30 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 8



## పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్రూం ఇల్లు అందాలి - కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం / కలెక్టరేట్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):**

పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసి అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికపై, సమగ్ర కుటుంబ సర్వే , డేటా ఎంట్రీ, జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్ లు వివిధ శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు . కొత్తగూడెం, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాలలో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం

మిగతా 2 లో...

### ఏజెన్సీ లో మూడు పువ్వులు ఆరు కాయలు



# పేదల నడ్డి విరుస్తున్న.. వడ్డీ వ్యాపారం

2 లో..

**పేదల అవసరాలు కొందరు రోజువారీ వడ్డీ వ్యాపారులకు వరంగా మారుతోంది. పైసా మొత్తంలో అప్పులిచ్చి పావలా మొత్తంలో వసూళ్లు చేస్తూ పేదల కష్టాన్ని కాజేస్తున్నారు రోజు వారీ వడ్డీ వ్యాపారస్థులు . దీంతో చేసిన అప్పు చెల్లించలేక తిరిగ అప్పు రాయిస్తూ వేలకు వేలు అప్పు, వడ్డీ చెల్లించవస్తోంది. తీసుకున్న అప్పు ప్రస్తుతం చెల్లించే పరిస్థితిలో లేము అని చెప్పిన కనికరించే పరిస్థితి లేక ఒత్తిడి తెస్తుండటంతో అప్పుదారులు పిల్లలను వదిలేసి భయంతో ఇళ్లు వదిలి వెళ్లిపోయే బలైపోతున్న పరిస్థితులు దాపురిస్తున్నాయి.**

◆ భద్రాచలం టౌన్, ప్రజాజ్యోతి



### పేద నిరుద్యోగ యువత పాలిట..
# దేవా(గ్రంధా)లయం

**లక్షల రూపాయలతో కోచింగ్ అవసరం లేదు.. చదువుకోవాలనే తపన ఉంటే చాలు**

**విద్యార్థులకు కావలసిన మెటీరియల్ అందిస్తున్న గ్రంథాలయ నిర్వాహకులు**

**చర్ల, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి, నిరుపేద విద్యార్థులకు, గత పది సంవత్సరాలుగా ఉద్యోగ అన్వేషణలో నిరీక్షిస్తున్న యువతకు ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ క్యాలెండర్ ప్రవేశపెట్టిన నాటినుండి ఏ ఉద్యోగ అన్వేషణలో ఎవరైతే ఉన్నారో వారి వారి సబ్జెక్టుల ఎంపిక నిమిత్తం పుస్తకాన్వేషణలో జిల్లా కేంద్రంతో పాటు, మారు మూల ప్రాంతాలలోని గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు దేవాలయంలా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న పోటీపరీక్షలలో విద్యార్థుల్లో అత్యంత పోటీని ఎదుర్కోవాల్సి వస్తున్నందున, దీనిని ఎదుర్కొనేందుకు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పట్టణాల్లోని కోచింగ్ సెంటర్లకు పరుగులు తీస్తున్నారు. ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్న

మిగతా 2 లో...

# విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

**హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పారదర్శకంగా నిర్వహించాలి...జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



2 లో...

### కులామతాలకు ప్రతీక..
# హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా



2 లో...

## పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్రూం ఇల్లు అందాలి - కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

వ్యక్తం చేశారు. కరకగూడెం, చర్ల మండలాలు మారుమూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్తు అంతరాయం, నెట్ వర్క్ సమస్య, అదేవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ల కొరత ఉన్నందున బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తయిన తర్వాత కరకగూడెం, చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని భద్రాచలం ఆర్డీవోని పర్యవేక్షించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికకు తహసీల్దార్ అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత నిరుపేదలను గుర్తించి వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తహసీల్దార్లందరూ తమ పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పేదవారిని గుర్తించి తమకు నివేదికలు అందించాలని కోరారు. తహసీల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవో లకు సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు, ఎలాంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గిరిజన ఇతరులకు విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కులామతాలకు ప్రతీక.. హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా



**ఇల్లందు, నవంబర్ 29, ప్రజాజ్యోతి:**

కులమతాలకు ప్రతీకగా ఇల్లందులోని సత్యనారాయణపురంలో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా నిలుస్తుందనే చెప్పొచ్చు. గత 22 ఏళ్లుగా హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గాలో వసు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో ఈ ఉర్సు ఉత్సవాలకు హాజరవుతూ ఉంటారు. అంతేకాకుండా భక్తులు వారు మొక్కిన మొక్కులు నెరవేరడంతో వారి వంతుగా ఉర్సు ఉత్సవాలకు సహకారాలను అందించడం జరుగుతుంది. నేటి నుంచి జరిగే హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా 22వ ఉర్సు ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. నేడు సాయంత్రం 5 గంటలకు నెంబర్ 2 బస్తీలోని హజరత్ ఖాసీమ్ దుల్హా దర్గా షరీఫ్ నుండి చాదర్, 6 గంటలకు సందల్ కార్యక్రమం ఉంటుంది. డిసెంబర్ 1న ఉదయం 8 గంటలకు నెంబర్ 2 బస్తీలోని హజరత్ ఖాసీమ్ దుల్హా దర్గా షరీఫ్ నుంచి జూలూస్, మధ్యాహ్నం 1 గంటకు ధావతే హజరత్, 6 గంటలకు సలామి, 7 గంటలకు ఖవాలి కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. అదేవిదంగా జూలూస్ కార్యక్రమంలో పలు రకాల కళా సంస్కృతుల ప్రదర్శనలతో పాటు గుర్రపు బగ్గీలు, ఒంటెలు, డప్పు వాయిద్యాలు, అయ్యప్ప స్వాములతో కలిసి ఇల్లందు పురవీధుల గుండా కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.



# పేదల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారం

**భద్రాచలం టౌన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)**

వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల్లో చాలా కుటుంబాలు బలైపోతున్నాయి. చేసిన అప్పులు తీర్చడానికి రోజువారి కూలీ చేసి జమ చేస్తున్నారు. కొన్నికొన్ని సందర్భాల్లో గడువు నాటికి తీసుకున్న అప్పు చేయలేకపోతే ప్రతీ వెయ్యికి రోజుకు ఐదు రూపాయలు చొప్పున వసూళ్లు చేస్తున్నారు. దీంతో తీసుకున్నది అప్పు కొద్దిగా, చెల్లించేంది అప్పు పెద్ద మొత్తాల్లో ఉండటంతో సంపాదన అంతా వడ్డీలకే సరిపోతోంది అని బాధపడుతున్నారు. దీంతో ఒక్క రూపాయి కూడా వెనుకేసుకోలేని పరిస్థితి దాపురించింది. ఏవైనా పెద్దపెద్ద ఆర్థిక అవసరాలు, ఆస్పత్రుల పాలైనప్పుడు తిరిగి పెద్ద మొత్తాల్లో అప్పులు చేయాల్సి వస్తోంది. దీంతో బతుకులు బలైపోతున్నాయి. అవసరాలు, విలాసాలకు తేడా తెలియకుండా అప్పులు దొరుకుతున్నాయి కదా అనీ చాలా మంది వెనుకముందూ ఆలోచించకుండా అప్పులు తీసుకుంటున్నారు. రోజూ చేసే వడ్డీ వ్యాపారం పూర్తిగా ధర్మమే. కేవలం నూటికి ఇరవై రూపాయలు మాత్రమే తీసుకుంటున్నారు. ఈ వ్యాపారంలో ధర్మ నాలుగు పాదాల్లో నడుస్తోంది. ఎదురితిరిగినా, పోలీసులను ఆశ్రయించే ప్రయత్నం చేసినా ఇళ్లమీదికి వెళ్లి గొడవలు చేసి మహిళలను దుర్భాషలాడి, ఇంట్లో సామాన్లు బయటకు విసిరేస్తామని ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారు. దీనికి బయపడి తిన్నా తినకున్నా ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధర్మ వడ్డీతో సహా అప్పుల చెల్లించాల్సిందే. దీంతో బ్రతుకులు తెలియకుండానే చితికిపోతున్నాయి..

### రోజువారి కూలీలే టార్గెట్

రోజు వారీ వడ్డీ వ్యాపారులకు మహిళలు, పేదలే టార్గెట్, కాలనీల్లో కొందరు మహిళలను కలిసి వడ్డీ వ్యాపారానికి సహకరించేలా చేస్తున్నారు. మితిమీరిన కోరికలు, విలాసవంతమైన జీవనం కోసం ఇదే ఛాన్సుగా భావించి అప్పులు తీసుకుంటున్నారు. ఇలాంటి అప్పులు గ్రూపుల్లో ఉండే వారంతా రోజువారీ కూలీలు, ప్రైవేటు పనులు చేసుకునే వారే ఎక్కువ. దీనిని బట్టి చూస్తే 50 వేలకు నెలకు రూ.20 వేలు వడ్డీ చెల్లిస్తున్నట్లు అవుతోంది. అంటే నూటికి రూ.40 వడ్డీ చెల్లిస్తున్నట్లు అవుతోంది. భర్తకు తెలియకుండా చాలా మంది మహిళలు ఇలా పెద్ద మొత్తాల్లో వడ్డీలకు తీసుకుని బలైపోతున్నాయి. తీరా అవి చెల్లించలేని పక్షంలో విషయం బయటకు పొక్కుతుందనే అనుమానంతో ఇళ్లు వదిలిసే వెళ్లిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఇదే సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. ఈ సంఘటన ఆధారంగా కూపీలాగుతుంటే రోజువారీ వడ్డీ ఆగడాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ప్రజలు ప్రాణాలు కోల్పోకముందే వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో నుండి ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# పేద నిరుద్యోగ యువత పాలిట దేవా(గ్రంధా)లయం

(మొదటి పేజీ తరువాయి...)

తరుణంలో ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద నిరుద్యోగ యువతకు మారుమూల ప్రాంతాల్లోని గ్రంథాలయ కేంద్రాలు ఒక కోచింగ్ సెంటర్ లా మారి వారి పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలు, అందిస్తూ పేదవారికి ఒక దేవాలయాలుగా దర్శనమిస్తున్నాయి. దీనికి ఉదాహరణగా రెండు నెలల క్రితం జరిగిన ఉద్యోగ పోటీ పరీక్షల్లో ముగ్గురు నిరుపేద నిరుద్యోగ యువకులు తమ వద్ద లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్ తీసుకునే స్తోమత లేక చర్ల గ్రంథాలయాన్ని ఒక కోచింగ్ సెంటర్ లా ఉపయోగించుకున్న ఆ ముగ్గురు యువకులు నేడు ఎస్ జి టీలుగా ఉద్యోగం సంపాదించుకొని టీచర్ వృత్తిలో కొనసాగుతున్నారు. జనవరి, ఫిబ్రవరిలో రాబోయే టెట్, డీఎస్సీ, నోటిఫికేషన్ల కోసం ఆత్రంగా ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లను ఆశ్రయించలేని జిల్లాలోని నిరుద్యోగ యువత, మరికొందరు గ్రంధాలయాల్లో కావలసిన పుస్తక మెటీరియల్ తీసుకొని వారి బంగారు భవిష్యత్తు కోసం బాట వేసుకోవడానికి అహర్నిశలు కష్టపడుతున్నారు.

**గ్రంథాలయ నిర్వాహకుల సేవలు భేష్..**

జిల్లాలోని గ్రంథాలయాల్లో నిర్వాహకులుగా పని చేస్తున్న వారి సేవలు అభినందనీయంగా ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు మారుమూల ప్రాంతాల్లో సైతం వీరు అహర్నిశలు శ్రమిస్తూ నిరుద్యోగులకు, పాఠకులకు కావల్సిన పుస్తక సదుపాయాన్ని అందిస్తున్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతమైన చర్ల మండలంలోని గ్రంథాలయ శాఖ నిర్వాహకుడుగా పనిచేస్తున్న చుక్కబట్ల వంశీకృష్ణ చర్ల మండలానికి చెందిన వారు కావడం, మండల ప్రజల స్థితిగతులు పూర్తిగా తెలిసి ఉండడంతో స్థానిక ప్రజలు పడుతున్న కష్టాలకు అనుగుణంగా మండలంలోని పేద విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు కావలసిన పుస్తక మెటీరియల్ ని తనకు చేతనయినంతలో, దాతలను ఆశ్రయించి పుస్తకాలను సమకూరుస్తున్నారు. గత 15 రోజుల క్రితం చర్ల మండలానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆర్ కె ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ యజమాని దేవా భక్తుని రామకృష్ణతో సంప్రదింపులు జరపగా విద్యార్థుల కోసం ఏదైనా చేయాలని తపనతో వరంగల్ కు చెందిన ఎస్ అగ్రికేర్ అనే కంపెనీ ద్వారా 25 వేల రూపాయల పుస్తకాలను సమకూర్చినట్లు, అంతేకాక గత మార్చి నెలలో విద్యార్థుల కోసం గ్రంథాలయ భవనానికి రెండు కూలర్లు కూడా వితరణగా అందజేసినట్లు గ్రంథాలయ నిర్వహికులు తెలిపారు.

**పేద విద్యార్థులకు పెద్దదిక్కుగా గ్రంథాలయాలు**

మారుమూల ప్రాంతాలైన చర్ల మండ



లంలోని నిరుద్యోగ యువతకు కావలసిన స్టడీ మెటీరియల్ ని అందిస్తూ నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడుతున్న గ్రంథాలయ నిర్వహకులు వంశీకృష్ణ పడుతున్న తపనకు మేమంతా ఎంతో రుణపడి ఉన్నాం.

**చర్ల మండల గ్రంథాలయానికి నేను ఎంతో రుణపడి ఉన్నా**

గత 15 సంవత్సరాలుగా ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ కూలి పనులు చేస్తూ జీవితాన్ని కొనసాగించిన నాకు ఎస్ జి టి (ఉపాధ్యాయ) ఉద్యోగ భిక్ష పెట్టిన చర్ల మండల గ్రంథాలయ శాఖకు నేను ఎంతో రుణపడి ఉన్నా భవిష్యత్తులో నాలాంటి పేద నిరుద్యోగ యువత కోసం ఏదైనా చేయాలని ఉంది. నా శక్తి మీద ఎంతో కొంత చేసి తీరుతా.



## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

**ములకలపల్లి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి):**



విద్యార్థుల కు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా మంగపేట పి హెచ్ సి ప్రహరీ నిర్మాణా నికి స్థలాన్ని పరిశీలించారు. పహరి నిర్మానికి అంచనా వ్యయాన్ని సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ముత్యాలంపాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమలాపురం ఎస్టీ బాలుర అక్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నుంచి హాస్టల్ వరకు కాలినడకన వెళ్లి హాస్టల్ డార్మాంటరి,ని పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించడం తోపాటు, విద్యార్థుల స్ధానానికి వేడినీళ్లు అందించటానికి సోలార్ హీటర్లను ఏర్పటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్, పి ఆర్ ఈ ఈ శ్రీనివాసరావు, స్థానిక తహశీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి , ఎంపిఓ లక్ష్మయ్య, ఆర్ ఐ భద్రు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచామృతాభిషేకం





**పాల్వంచ రూరల్ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి) లో శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో వైభవంగా అభిషేకంనిర్వహించారు.తొలుత మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం నిర్వహించచారు. అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పెద్దమ్మగుడిలో "రుద్ర హోమం" మాసశివరాత్రిని పురస్కరించుకొని పాల్వంచ మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో శుక్రవారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో రుద్ర హోమం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి,స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహోమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. రుద్రహోమంలో నలుగురు దంపతులు పాల్గొనగా వారికి అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేష వస్త్ర ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారిని ఎన్. రజనీకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లకావత్ వెంకటేశ్వర్లు అభినందనల వెల్లువ

**భద్రాచలం టౌన్ / నవంబర్ 29(ప్రజాజ్యోతి ):**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా లకావత్ వెంకటేశ్వర్లుని నియామకం చేసిన సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభినదన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులు మాట్లాడుతూ లకావత్ వెంకటేశ్వర్లు గతంలో దిశ కమిటీ సభ్యులుగా, తదుపరి ఆత్మ కమిటీ చైర్మన్ గా, ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా అంచెలంచెలుగా ఎదుగుతు, అందరితో సౌమ్యంగా ఉంటు, అందరి మనిషిగా ఉంటు ఎల్. వి. మున్ముందు మరిన్ని పదవులు అలంకరించాలని, భవిష్యత్తులో భద్రాచలం అభివృద్ధికి తోడ్పాటు అందిచాలని, ఈ గౌరవం భద్రాద్రి పౌరులదరికి దక్కినట్లు భావిస్తున్నామని వక్తలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యశోద రాంబాబు, పాకాల దుర్గాప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డా. గోళ్ళ భూపతి రావు, రోటరీ



క్లబ్ అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి సాగర్, ,ప్రభాకర్ గుప్తా, హరిశ్చంద్ర నాయక్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు, పల్లింటి దేశప్ప, సోమరౌతు శ్రీనివాస్, ఎస్. కె. అజీమ్, చారుగుళ్ళ శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు, కామిశెట్టి కృష్ణార్జునారావు రావు, చారుగుళ్ళ వెంకట నాగ భూషణం, కుంచాల రాజారాం, రఫి, పరిటాల విష్ణుమూర్తి, వీధుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ





**భద్రాచలం టౌన్/నవంబర్ 29(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో స్వామివారికి శుక్రవారం స్వర్ణకవచాలంకరణ నిర్వహించారు. తొలుత స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, అభిషేకం, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

**నల్లపూసల గొలుసు బాధితురాలికి అందజేత** ... భద్రాచలం రామాలయంలో గురువారం రాత్రి విశాఖపట్నం నుంచి భద్రాద్రి రాముడు దర్శనానికి వచ్చిన శ్రీమతి ప్రసన్న సుమారు 1,00,000 రూపాయలు విలువ గల నల్లపూసల గొలుసును బాధితురాలు పోగొట్టుకుంది. కాగా అదే రాత్రి ఎస్పీఎఫ్ సిబ్బందికి నల్లపూసల గొలుసు లభ్యం కాగా ఈ విషయం ఆలయ ఈవో ఎల్ రమాదేవి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆ నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళను గుర్తించి అందజేయాలని ఈవో సూచించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం జె ఈ ఓ శ్రావణ్ కుమార్ నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళ వచ్చి తగిన ఆధారాలను చూపించడంతో గొలుసును ఆ మహిళకు అందజేశారు.

## రైతు సంబరాల వేడుకలకు వ్యవసాయ శాఖ ఆహ్వానం

**దమ్మపేట / నవంబర్29(ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రైతు సంబరాల కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి మండల వ్యవసాయ అధిగారి ఆహ్వానం పలుకుతున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ, సన్నరకం ధాన్యానికి 500 బోనస్ తధితర పథకాలు అందించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మహబూబ్ నగర్ పట్టణంలో ఈ వేడుకలను ప్రారంభించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలోని రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడనున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రైతులందరు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని వ్యవసాయాధికారి రైతులను కోరారు.

## ట్రాఫిక్ అవగాహనపై శ్రీ చైతన్య విద్యార్థుల సేఫ్ ఇండియా కార్యక్రమం





**పాల్వంచ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**

పట్టణ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా శుక్రవారం ట్రాఫిక్ అవగాహనపై సేఫ్ ఇండియా ట్రాఫిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై సుమన్ హాజరై విద్యార్థ్యలకు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి వాహనదారులను చైతన్య పరిచే విధంగా ట్రాఫిక్ రూల్స్ , హెల్మెట్ ధరించాలని ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించని వారికి పుష్పాలు ఇచ్చి వారి బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ్య, డీన్ మధు, సి ఇంచార్జ్ నాగబాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విదార్థులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ నిర్ణయం పట్ల హర్షం : ప్రముఖ విద్యావేత్త ఎల్లయ్య రెడ్డి

**పాల్వంచ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**



పదవ తరగతి పరీక్షా విధానంలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి రద్దు చేయడం పట్ల స్థానిక ప్రముఖ విద్యావేత్త, యస్.వి ట్యూటోరియల్స్ కరస్పాండెంట్ పి.ఎల్లయ్యరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ప్రతిభ కలిగినటువంటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ విధానం వలన విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ఆయన భావించారు. ఇందుకుగాను విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుష్టు వ్యాధి నివారణపై సిబ్బందికి శిక్షణ



**టేకులపల్లి / నవంబర్ 29, (ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 2వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తారీకు వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంపై వైద్య సిబ్బందికి శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలైనా చర్మంపై రాగి రంగు ఎర్రటి గోధుమ వర్ణపు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు, మొద్దు భారీ స్పర్శ లేకుండా ఉంటాయని కుష్టివ్యాధిని సరైన సమయంలో గుర్తించకపోతే ఆ వ్యక్తికి అంగవైకల్యం రావడంతో పాటు, ఆరోగ్యవంతులకు సోకే ప్రమాదం ఉంటుందని తెలిపారు. కావున సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని ఈ వ్యాధిని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బంది ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు 20 ఇండ్లను సందర్శించి ప్రతీ కుటుంబంలోని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానాస్పద వ్యాధి లక్షణాలు ఉంటే వారిని గుర్తించి తగిన పరీక్షలు చేసి వారికి వెంటనే మందులు ఇప్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి , డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్యా, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ , నాగు బండి వెంకటేశ్వర్లు , కౌసల్య, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలకు ఆట వస్తువులు పంపిణీ



**పాల్వంచ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):** లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా చైర్ పర్సన్ లయన్ రేపాల మదన్ మోహన్ అధ్యక్షతన పాల్వంచలోని ఆశ్రమ పాఠశాలకు ఆట వస్తువులు అందజేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా సీనియర్ లయన్ సభ్యులు ఎడవల్లి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన లయన్స్ క్లబ్ సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పోట్రు సతీష్, క్లబ్ కార్యదర్శి మాడిశెట్టి రాజమనోహర్, గ్లోబల్ సర్వీస్ కన్వీనర్ ఆరుద్ర సత్యనారాయణ, క్లబ్ సభ్యులు కత్తి శ్రీనివాస్, దస్తగిరి, జవహర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండగ ను జయప్రదం చేయాలి

**టేకులపల్లి / నవంబర్ 29, (ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 30న మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండగ, సీఎం బహిరంగ సభను వీడియో కాన్ఫరెన్స్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లో ఉన్న రైతు వేదికలో రైతు పండగ, రుణమాఫీ, తెలంగాణ పండగను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, గ్రామస్తులు, అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఆహ్వానితులని టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ తెలిపారు

## విద్యార్థులకు డ్రాయింగ్ కిట్ వితరణ



**బూర్గంపహాడ్ / నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల పోలవరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా ఆధ్వర్యంలో శ్రీ భాగ్య హాస్పిటల్ పాల్వంచ యాజమాన్యం డాక్టర్ సురేష్ పాడ్యా , డాక్టర్ భాగ్యలక్ష్మి దంపతులచే శుక్రవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్, డ్రాయింగ్ కిట్ అయిన నోటు పుస్తకం, స్కేల్, పెన్సిల్, క్రేయాన్స్, కంబాక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాల విద్యాభివృద్ధి కోసం నిరంతరం విరాళాలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్న డాక్టర్ సురేష్ పాడ్యా దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు వారి సేవా కార్యక్రమాలు లను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జన కళ్యాణ్ దివాస్ విరాళాల సేకరణ



**భద్రాచలం టౌన్ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణ కేంద్రంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో జన కళ్యాణ్ దివాస్ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బహుజనులందరూ బీఎస్పీకి సహకరిస్తూ ఈ మహోద్య మంలో భాగస్వాములు కావాలని బీఎస్పీ జిల్లా ఇన్చార్జి తడికల శివ కుమార్ అన్నారు. బృహత్తర కార్యక్రమంలో భద్రాచల నియోజకవర్గ ప్రజలు భాగస్వాములై ఆర్థిక సహాయాన్ని అందించాలని పేర్కొన్నారు.

# జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం విద్యార్థుల ప్రతిభ

### అభినందనలు తెలిపిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**పాల్వంచ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) పోటీలలో అండర్ 17 బాలురుల విభాగంలో శ్రీవిద్య స్కూలుకు చెందిన పి. నోయల్ విన్సెంట్ జాతీయ స్థాయి పోటీల్లో ఫెన్సింగ్ విభాగంలో తెలంగాణ రాష్టానికి బ్రాంజ్ మెడల్ సాధించారు. అదేవిధంగా జూడో, నెట్ బాల్, బ్యాట్మెంటన్, హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పథకాలు సాధించారు. అండర్ 14 బాలికల విభాగంలో శ్రీవిద్య స్కూల్ కు చెందిన గరిడేపల్లి భావన కీర్తిక, నవభారత్ పబ్లిక్ స్కూల్ పాల్వంచకు చెందిన విద్యార్థులు రోడా గ్రీస్ బ్యాడ్మింటన్, ఫెన్సింగ్, జూడో విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఎస్ జి ఎఫ్ విద్యార్థులను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను అభినందించిన అనంతరం మాట్లాడుతూ క్రీడ నైపుణ్యతను తెలుపుతూ, క్రీడల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని డివైఎస్ఓ, నూతన ఒలంపిక్ కమిటీకి తెలియజేశారు. పిల్లల ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నరేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**ఇల్లందు / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలోని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇల్లందు పిఎసిఎస్ చైర్మన్ కృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమం ఉద్దేశం ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. రైతులకు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల్లో భాగంగా రైతు రుణమాఫీ ఇల్లందు నియోజకవర్గంలో దాదాపుగా రూ. కోటిన్నరకు పైగా లబ్ధి పొందడం జరిగిందన్నారు. రైతులకు సన్న రకానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, రైతు పెట్టుబడిలో భాగంగా రైతులకు రూ. 15000, కౌలు రైతులకు రూ. 12000 అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు భీమా, ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరుకాలం కష్టించి పంట పండించిన రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వారి పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు.

## ఘనంగా ఉద్యమకారులను సన్మానం



**టేకులపల్లి / నవంబర్29 (ప్రజాజ్యోతి ):** దీక్ష దివాస్ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆనాడు 2001లో ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మాన కార్యక్ర మం నిర్వహించారు. అందులో భాగంగా టేకులపల్లి మండలం కుమ్మరి కిరణ్ కుమార్, నంగారబేరి లాలునాయక్ లను జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు , మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, ఉద్యమకారుడు దిండిగల రాజేందర్ , వద్దిరాజు రవిచంద్ర, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వర రావుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ , బోడ బాలు నాయక్, టేకులపల్లి మండల నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ ను జయప్రదం చేయండి

### రోజు, రోజుకు విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఫుడ్ ఫాయిజన్ ఘటనల పై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

### నిరసనగా నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్



**భద్రాచలం టౌన్ / నవంబర్ 29, (ప్రజాజ్యోతి ):** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర వ్యాప్త బందును జయప్రదం చేయాలని పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనీ పట్టణ నాయకులు కొప్పుల రవీందర్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయని, రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోయిందని, నాసిరకం భోజనం వల్ల ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు రోజురోజుకీ పిట్టల్లరాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి కూడా చూడలేని గుడ్డివాడిలా వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండానే ఒక్క సంవత్సరం గడిచిపోయిన ఈ సమస్యలు పైకనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందని మండిపడ్డారు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిల పై రివ్యూ చేసి, సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది అని అన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు . విద్యాశాఖ మంత్రి ని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యపై సమరశీల పోరాటలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేటి రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిస్తుందని భద్రాచలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలన్నీ స్వచ్ఛందంగా బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పోటు ప్రసాద్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### సంతాపసభలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి / నవంబర్ 29 (ప్రజా జ్యోతి ):**

ఎన్నో ప్రజా, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజానాయకుడిగా మరింత ఎదుగుతున్నతరుణంలో పోటు ప్రసాద్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మూడు దశాబ్దాలపాటు క్రియాశీలక రాజాకీయాల్లో కలిసి పని చేసి ఆకస్మికంగా మృతిచెందిన పోటు ప్రసాద్ ఉద్యమ స్మృతుల్ని మిగిల్చారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర ప్రారంభానికి ముందు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్' భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాపసభలో అయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ, ప్రజా సంఘాల బలోపేతంకోసం అనునిత్యం పరితపించేవాడని, పార్టీని నమ్ముకునే ప్రజా సేవకు అంకితమైన కార్యకర్తలకు ప్రసాద్ భరోసా అని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించే గొప్ప నా యకుడు ప్రసాద్ అని కొనియాడారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాడే మోసి ప్రసాదుతో ఉన్న అనుబంధాన్ని చాటారు. అయన లేని లోటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పార్టీ శ్రేణులను కోరారు.

# మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన జి హెచ్ ఎస్ విద్యార్థులు



**టేకులపల్లి / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**

మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన జిహెచ్ఎస్ విద్యార్థులు. జిహెచ్ఎస్ టేకులపల్లిలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో జిహెచ్ఎస్ టేకులపల్లి విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో వి.శ్రీ హరిణి ప్రథమ స్థానం, నీరజ్ ద్వితీయ స్థానం, అక్షిత్ తృతీయ స్థానం, తెలుగు మీడియంలో వికాస్ ప్రథమ స్థానం సాధించారు. జి హెచ్ ఎస్ హెచ్ ఎం శ్రీనివాసరావు విద్యార్థులను, మాథ్స్ టీచర్స్ , స్వరూప, సురేష్, రాణి, లెనిన్లను హెచ్ఎం అభినందించారు.

# తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

**జూలూరుపాడు / నవంబర్ 29 (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ గణిత ఫోరం (TMF) ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్న పత్రాలను మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులకు గణితంలోని మెలుకువలను తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు డిసెంబర్ 11వ తేదీన కొత్తగూడెంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యాసాగర్, ప్రభాకర్, లింగయ్య, శ్రీనివాసరావు, పురుషోత్తం, వెంకటేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కల్పించాలి




**జూలూరుపాడు / నవంబర్ 29 (ప్రజా జ్యోతి ):**

వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కల్పించి సంవత్సరానికి ₹12,000 అందించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షురాలు కంగాల వెంకటమ్మ, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ ధర్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజాపంద అనుబంధ సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలని ఇంటి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని వారు కోరారు. వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్ను పెంచి తక్షణమే అందించాలన్నారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు లేక అనేకమంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని, తక్షణమే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, టి యు సి ఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



**ఇల్లందు / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**

ఇల్లందు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో డ్వాక్రా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని విభాగాల్లో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. డ్వాక్రా రుణాలు తీసుకుని గ్రూప్ ద్వారా కలిసికట్టుగా వ్యాపారాలు నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహార పదార్థాలు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, ఎకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, టిపిఓ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్, కుమ్మరి రవీందర్, సయ్యద్ ఆజామ్, మెప్మా అధికారి నాగమణి, మెప్మా, డ్వాక్రా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫ్రైడే, ఫ్రైడే కార్యక్రమం



**టేకులపల్లి / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రంలోని కోయగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణ, వసతి గృహా ఆవరణను శుభ్రంగా అద్దం వలే విద్యార్థులు తీర్చిదిద్దారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.అమర్ సింగ్, తారాబాయి రమాదేవి, హాము, ఇ పి రాజు, బాలరాజు, సైదులు, మోతిలాల్, రవికుమార్ మంగమ్మ, జానకి, రాంబాబు, కిషోర్ సింగ్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, డిప్యూటీ వార్డెన్ నాగేశ్వరరావు, భద్రు, సామ్య, సునీత, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాలలో గైనకాలజీ వైద్య నిపుణుల ఇంటర్వ్యూ

**భద్రాచలం టౌన్ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో (01) గైనకాలజీ వైద్య నిపుణులను కాంట్రాక్ట్ పద్ధతిన వాక్ -ఇన్- ఇంటర్వ్యూల ద్వారా నియమించుటకు నిర్ణయించడం జరిగింద ని భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ ఎం రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వైద్యుల పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు డిసెంబర్ 03 తేదీన అన్ని సర్టిఫికెట్లు, అనుభవ సర్టిఫికెట్లు ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో ఉద యం 10 గంటలకు భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలలో జరుగు వాక్-ఇన్- ఇం టర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. వివరాల కోసం +919959086989 నెంబర్ ని సంప్రదించగలరు అని అన్నారు.

# మూడు రోజుల్లో పూర్తికానున్న సమగ్ర కుటుంబ సర్వే : ఆర్ డిఓ డి. మధు

**చంద్రుగొండ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**

మూడు రోజుల్లో సమగ్ర కుటుంబ సర్వే పూర్తికానుందని ఆర్ డిఓ డి. మధు తెలిపారు. శుక్రవారం చంద్రుగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో 28% డేటా ఎంట్రీ పూర్తయిందని, మరో మూడు రోజుల్లో 100% పూర్తవుతుందని తెలిపారు. చంద్రుగొండ మండలంలో 36% అన్నపురెడ్డిపల్లి మండలంలో 57% డేటా ఎంట్రీ పూర్తయింది అన్నారు. డివిజన్ పరిధిలో అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో డేటా ఎంట్రీ ను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా తగు ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. గానుగపాడు, నల్లచెరువు రికార్డులను పరిశీలించటం జరుగుతుందని తెలుపుతూ హైకోర్టు ఆదేశాల మేర నష్టపరిహారం అందజేస్తామన్నారు. జిల్లాలో డేటా ఎంట్రి లో చంద్రుగొండ నాలుగవ స్థానంలో ఉందని తెలిపారు. అనంతరం కార్యాలయంలోని భూ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దార్ సంధ్యారాణి, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీప్రసన్న ఉన్నారు.



# ఎమ్మెల్యే సతీమణిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



*టేకులపల్లి /నవంబర్ 29 (ప్రజాజ్యోతి):*

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరంలక్ష్మిని శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మండలం కాంగ్రెస్‌పార్టీనాయకులురాపూరి సతీష్ పరామర్శించారు. కోరం లక్ష్మీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు శివశక్తి పూజారుల సమావేశం: మద్దిశెట్టి సామేలు



*చంద్రుగొండ /నవంబర్ 29(ప్రజాజ్యోతి):*

నేడు చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం లాక్ష్య గార్డెన్ లో విశ్వహిందూ మహా సంఘం ఆధ్వర్యంలో జరగనున్న శివశక్తుల పూజారుల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినే టర్ మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 8 రాష్ట్రాల నుండి పీఠాధి పతులు హాజరవుతున్నారన్నారు. గురూజీ నేషనల్ కోఆర్డినేటర్ శాంతి ముఖేష్ నాథ్ ,మహారాష్ట్ర జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మీ ఠాకూర్, బిజెపి ఉత్తర భారత దేశ ఉపాధ్యక్షులు వీరేందర్ దీర్ఘాస్ , రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు నితీష్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు రమేష్ కేతన్, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వైభవ సూర్య , జాతీయ ప్రధాన కార్యదర్శి కుశాల్ పలివాళే , కర్ణాటక మహామంత్రి మహావీర్ కొరవై, తదితరులు హాజరవుతు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి చంద్రుగొండ, ఏనుకూరు, జూలూరు పాడు, టేకులపల్లి, ఇల్లందు, నర్సంపేట మండలాల నుండి ముఖ్యులు పాల్గొన నున్నారని తెలిపారు.

# సానికొమ్ము పుట్టినరోజున అన్నదనం

## వృద్ధాశ్రమంలో బర్త్ డే వేడుకలు





*భద్రాచలం టౌన్ /నవంబర్ 29(ప్రజాజ్యోతి ):*

ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఐటీసీ పీఎస్పీడీలో బి.ఆర్.టి.యు యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం సరోజా వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. వృ ద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఈ వృద్ధాశ్రమంకు తన వంతు సహకారం అందచేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్,వెంకటేశ్వర్లు,గోపి,బాలరెడ్డి,గోపాల్,సతీష్,పోటు నరసింహారావు రాజశేఖర్ రెడ్డి, కొండారెడ్డి, వేణు, దుర్గేష్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# రేనోవేషన్ చేసిన పనులను ప్రారంభించిన జిఎం





*టేకులపల్లి / నవంబర్29 (ప్రజాజ్యోతి):*

ఇల్లందు ఏరియా టేకులపల్లి హైటెక్ కాలనీలో రేనోవేషన్ చేసిన చిల్డ్రన్స్ పార్క్, సిఇఆర్ క్లబ్, షటిల్ కోర్ట్ లను ఏరియా జిఎం జాన్ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై వాటి పనులను ప్రా రంభించారు. అనంతరం నిర్వహిం చిన ఫ్యామిలీ డే వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అదే విధంగా ఉద్యోగుల సంక్షేమానికి అంతే ప్రాధా న్యత ఇస్తుందని, ఇటువంటి వేడుకలు నిర్వహించడం వలన ఉద్యోగులకు, యాజమాన్యం మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని ఎటువంటి భిన్న అభి ప్రాయాలు లేకుండా అందరూ ఒక తాటిపై వచ్చి సంస్థ నిర్దేశించిన లక్ష్యా లను సాధించుటకు తోడ్పడతారని తెలిపారు. అనంతరం ఫ్యామిలీ డే సందర్భంగా నిర్వహించిన వివిధ రకా ల క్రీడలలో గెలుపొందిన ఉద్యోగుల కుటుంబాల మహిళలకు బహుమ తులు ప్రదానం చేశారు. ఈనెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న జిఎం జాన్ ఆనంద్ ను సి.ఇ.ఆర్ క్లబ్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవింద రావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఆఫీ సర్ శివశంకర్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ కార్యదర్శి భూక్య నాగే శ్వరరావు, సిఇ ఆర్ క్లబ్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సాయి మందిరానికి వెండి అర కేజీ బహుకరణ



*భద్రాచలం టౌన్ / నవంబర్ 29(ప్రజాజ్యోతి ):*

భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా మందిరానికి ఎటపాక సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కే. పార్థసారథి సత్యవతి దంపతులు శ్రీ సాయిబాబా వారికి అరకేజీ వెండిని ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినా రాయణ కోశాధికారి కుంచాల రమేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పూసుకుంటలో ఐటిడిఏ అధికారుల పర్యటన

## గ్రామ అభివృద్ధికి స్థానిక ప్రజల సలహాల స్వీకరణ



*దమ్మపేట / నవంబర్ 29(ప్రజాజ్యోతి ):*

మండల పరిధిలోని మారుమూల గిరిజన పంచాయతీ అయిన పూసుకుంటలో ఐటిడిఏ అధికారులు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో అధికారులు సమావేశం నిర్వహించి, పంచాయితీ అభివృద్ధికి అవసరమైన సల హాలు, సూచనలు స్వీకరించారు. ఈ క్రమంలో గ్రామస్తులకు అందుతున్న సౌక ర్యలపై ఆరాతీసారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ వో ఉదయ్, ఎస్ వో . భాస్కర్ రావు, జేడిఎమ్ వి.హరికృష్ణ, ట్రిక్కర్ సెక్షన్ అసిస్టెంట్ . రామ్ కుమార్, ఏఈ .సుబ్బరాజు తధితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు

*చంద్రుగొండ / నవంబర్ 29( ప్రజా జ్యోతి ):*



బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా శుక్ర వారం అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దానిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ తెలుగు సంక్షేమ భవ నాన్ని ముట్టడికి పిలుపునివ్వడంతో ముందస్తుగా చంద్రుగొండ మండల బిజెపి అధ్యక్షుడు భోగి కృష్ణ య్య జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, మరకాల రవీందర్ రెడ్డిలను అరెస్టు చేసి స్టేషన్ కు తర లించారు. ఈ సందర్భంగా భోగి కృష్ణయ్య మాట్లా డుతూ ముందస్తు అరెస్టులతో బిజెపి కార్యకర్తలను భయపెట్టలేరని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లో నాణ్యమైన భోజనాన్ని పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభు త్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇటీ వల ఓ విద్యార్థిని పాయిజనింగ్ తో మృతి చెందినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం ఎంతవరకు సబబు అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చాలని చలికాలంలో స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యంతో పాటు, దుప్పట్లు , స్వెటర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉమా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న
# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దంపతులు

**భద్రాచలం టౌన్ / నవంబర్ 29(ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామివారిని శుక్రవారం పెళ్లిరోజు సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్ రావు, ప్రవీణ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చ



కులు దంపతులను శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెల తిరుపతిరావు, చింతాటి చిట్టిబాబు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, దొడ్డిపట్ల కోటేష్, అన్నె సత్యనారాయణమూర్తి, గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయ విద్యార్థిని మాధురికి ప్రథమ బహుమతి

**చర్ల /నవంబర్ 29 (ప్రజా జ్యోతి ):**

చర్ల మండలంలోని 11 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మీకోసం మేమున్నాం కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జరిగిన వక్తృత్వ పోటీలో గురుదేవ్ విద్యాలయానికి చెందిన మాధురి ప్రథమ బహుమతి గెలుచుకుంది. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సామాజిక సేవలు – మానవతా విలువలు, మన భాగస్వామ్యం అనే అంశంపై పోటీలు నిర్వహించగా గురుదేవ్ విద్యాలయానికి చెందిన భూహ్యావరపు మాధురి ప్రథమ స్థానం గెలుసుకుంది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చర్ల సీఐ రాజు వర్మ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ పోటీలో ప్రథమ స్థానం గెలుచుకున్న మాధురికి మండలంలోని అధికారులు విద్యావంతులు పుర ప్రముఖులు ప్రశంసలు అందజేశారు. మండల స్థాయి వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన సందర్భంగా బుహ్యావరపు మాధురిని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ హెచ్ జివి. ప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం వి . సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాస్, ఎస్ విశాల, తదితర టీచర్లు అభినందించారు.



## క్రీడాకారునికి పీవో అభినందన...ఆర్థికసాయం



**భద్రాచలం, నవంబర్ 29( ప్రజాజ్యోతి ):**

పాల్వంచ మండలం మారుమూల గ్రామమైన రేగళ్లతండాకు చెందిన సాయికిరణ్ ఈనెల 1 నుంచి 4వ తేదీవరకు మంచిర్యాల జిల్లా గాంధారిలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికకావడం సంతోషకరమని ఐటీడీఏ పీవో రాహుల్ అభినందించారు. శుక్రవారం తన ఛాంబర్లో రూ.10వేలు ఆర్థికసాయం అందించి క్రీడాకారుడిని ప్రత్యేకంగా అభినందించారు. సాయికిరణ్ దుమ్ముగూడెం మండలం గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడని, చదువులోనే కాకుండా క్రీడల్లో అద్వితీయమైన ప్రతిభ కనబర్చడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, ఏఎస్వో నాగేశ్వరరావు, ఈఎంఆర్ఎస్ పీఈటీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంబరాల వేడుకలలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### మండల వ్యవసాధికారి అరుణ్ బాబు




**ములకలపల్లి నవంబర్ 29, (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రైతుసంబరాల కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు ఒక ప్రకటనలో ఆహ్వానం తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏక కాలం లో 2 లక్షల రుణమాఫీ, సన్నరకం ధాన్యానికి 500 బోనస్ తధితర పథకాలు అందించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మహబూబ్ నగర్ పట్టణంలో ఈ వేడుకలను ప్రారంభించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా మండల పరిధిలోని ములకలపల్లి రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడనున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రైతులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని వ్యవసాయాధికారి రైతులను కోరారు.

## పిఏసిఎస్ లో ఘనంగా రైతు పండగ

**ములకలపల్లి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి ):**

ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ములకలపల్లి నందు రైతు పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు నడిపల్లి సునంద మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, పండించిన ధాన్యానికి క్వింటా కు రూ. 500 బోనస్ అందిస్తుందని తెలిపారు. అర్హులైన రైతులకు రైతు భరోసా పథకం రూ. 15వేలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మానిటరింగ్ అధికారి డి అరుణ్ కుమార్, సీఈ ఓ కుంచారపు శ్రీనివాసరావు సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.




## ఖమ్మం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఉచిత కంటి ఆపరేషన్లు

### ప్రతి శుక్రవారం మండల కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు: డాక్టర్ వి శ్రీనివాస్ రెడ్డి

**చంద్రుగొండ / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**



ఖమ్మం ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి వల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం చంద్రుగొండ ప్రభుత్వ వైద్యశాల, ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శుక్రవారం చంద్రుగొండ ప్రభుత్వ వైద్యాల్లో పలువురికి నేత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అవసరమైన వారి కి ఐ డ్రాప్స్ టాబ్లెట్స్ అందిస్తున్నామని, అవసరమైన వారికి ఖమ్మం ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా లెన్స్ ఆపరేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. రూపాయి ఖర్చు లేకుండా దూర దృష్టి లెన్స్ ను అవసరమైన వారికి అమరుస్తున్నారని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణిని పరామర్శించిన నేతలు



**ఇల్లందు / నవంబర్ 29( ప్రజాజ్యోతి ):**

అనారోగ్యంతో హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో విశ్రాంతి తీసుకుంటున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి ని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీలు పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, నాయకుడు కాకటి భార్గవ్ లు పరామర్శించారు. త్వరగా కోలుకొవాలని ఆకాంక్షించారు.

## తేగడ వీరభద్రుని కల్యాణం- కమనీయం

### నాలుగు శతాబ్దాల ఘన చరిత్రకు నిలయం
### భారీ సంఖ్యలో హాజరైన భక్త జన సందోహం

**చర్ల / నవంబర్ 29 (ప్రజాజ్యోతి ):**



భక్తులకు కొలిచిన కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తేగడ గ్రామం లో ఉన్న ఆలయ వార్షిక కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పవిత్ర కార్తీక మాస కృష్ణపక్ష చతుర్దశి ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఆలయ వార్షిక కల్యాణం, భారీ అన్నప్రసాద కార్యక్రమాలకు భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు యలమందల శ్రవణ్ కుమార్, యలమందల భానుప్రకాశ్ లు భద్రకాళీ, వీరభద్రస్వామి వార్ల కల్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్తజనకోటి సహకారంతో కీ.శే. మద్ది రామయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు, వంశస్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కళ్యాణమూర్తుల గ్రామోత్సవం నిర్వహించి, రాత్రి వేళ పాగోళ్లు, నారసాల సంబురం నిర్వహించారు. అబ్బురపరిచేలా సాగిన నారసాల సంబురంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమందల ప్రతాప్, వీరభద్రస్వామి, గ్రామస్తులు మద్ది భాస్కర్ రెడ్డి, మద్ది సత్యనారాయణ రెడ్డి, కంద్రపు వెంకటరెడ్డి, పొన్నపు సత్యనారాయణ రెడ్డి, యలమందల జగదీష్, చింతల రాంబాబు, బండి బాబి, చింతల వెంకటేశ్వర్లు, బోరా పెద్దిరెడ్డి, పొన్నపు సంతోష్ రెడ్డి, పాగా కిషోర్ సహా పలువురు పాల్గొన్నారు.

# ఎన్డి అజ్ఞాత దళ కమాండర్ అరెస్ట్



**ఇల్లందు, నవంబర్ 29, ప్రజాజ్యోతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్ అలియాస్ రమేష్ అలియాస్ బాబు అలియాస్ వినోద్ ను అరెస్టు చేసినట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్ర భాను తెలిపారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2013 నుంచి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళంలో తిరుగుతూ మండలంలోని వ్యాపారస్తు లు, ఫారెస్ట్ ఆఫీసర్లను బెదిరించిన ఘటనలో పలు కేసులు నమోదు అవ్వగా గురువారం ఇల్లెందు మండలంలోని ఎల్లాపురం గ్రామంలో ఓ ఇంట్లో విశ్రాంతి తీసుకున్నట్లు సమాచారం మేరకు కొమరారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇతనిపై ఇల్లెందు సబ్ డివిజన్ లో 6 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. అజ్ఞాతంలో పనిచేస్తున్న దళ సభ్యులు, నాయకులు స్వచ్ఛందంగా తమంతట తాముగా జనజీవన స్రవంతిలో కలవాలని, ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ నుండి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అమాయకపు ఆదివాసి ప్రజలు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అజ్ఞాత దళ నాయకులమని చెప్పి డబ్బులు వసూలు చేసిన, బెదిరించిన పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో గుండాల సీఐ రవీందర్, కొమరారం ఎస్సై సోమేశ్వర్ లు పాల్గొన్నారు

# డిసెంబర్ 2న ఇసుక వేలం

**ములకలపల్లి, నవంబర్ 29, ప్రజాజ్యోతి:** మండలంలోని ఆనందపురం శివారులో సీజ్ ఆరు ట్రాక్టర్ల ఇసుకును డిసెంబర్ 2న వేలం పాట నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ గుడ్ల పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏజన్సీ నిబంధనల ప్రకారం షెడ్యూల్ తెగలకు చెందిన వారు పాటలో పాల్గొనటానికి అర్హులని, ఆసక్తి గల వరకు ఆనందపురంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

# గిరిజన విద్యార్థులకు ఉద్దీపకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, పీవోలు

**భద్రాచలం, నవంబర్ 29 ప్రజాజ్యోతి:** గిరిజన సంక్షేమశాఖ జీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాల, బాలికలకు ఐటీడీఏ విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేనిదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజుపేటకాలనీలో జీపీఎస్ పాఠశాలలో ఐటీడీఏ ద్వారా రూపొందించిన ఉద్దీపకం ఇంగ్లీష్, గణితం విద్యార్థులకు వర్క్ బుక్ ను వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించిందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల, బాలికలకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందన్నారు. ఈ ఉద్దీపక పుస్తకాల వల్ల గిరిజన విద్యార్థుల్లో విద్యకు సంబంధించి దీపం వెలుగు నింపడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటీడీవో అశోక్ కుమార్, ఎంఈవో తోటమళ్ల రమ, ఎస్సీఆర్పీ శ్రీదేవి, హెచ్ఎం భాష్య, వర్క్ బుక్స్ రూపకల్పన, తయారుచేసిన ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# టిడిపి సభ్యత్వ కార్యక్రమం వేగవంతం చేయండి



**చర్ల, నవంబర్ 29(ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు స్వగృహంలో తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వం మరియు రెన్యూవల్, నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసరావు, కోనేరు రాము పాల్గొని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు, కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు, అభిమానులు పార్టీపై అభిమానంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామం తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. సభ్యత్వ నమోదు వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని కుటుంబంలోని వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమాను పార్టీ అందిస్తుందని వివరించారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పెద్దన్నగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదుకు ముందుకు రావాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో కేజీ బియ్యం రెండు రూపాయలకే అందించిన ఘనత ఆనాటి సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు కే దక్కుతుందన్నారు.. ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వ నమోదు చేసుకొని రాబోయే ఎన్నికల్లో టిడిపికి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లూరి మురళి, ఎడారి సత్యనారాయణ, చినబాబు, కాకర్ల సుందరం, ఎడ్ల సత్తిబాబు, రేగళ్ల సుధాకర్, బండి బాబు, గుమ్మడి హరికృష్ణ, గోడవర్తి వెంకట నాగయ్య, వేముల గంగరాజు, దగ్గుపల్లి రమేష్, గుర్రం లక్ష్మి, వేముల సారయ్య, పూజారి కొండబాబు పాల్గొన్నారు.